క్లుప్తంగా

విద్యార్థులకు బస్ పాస్‌లు ఇవ్వండి



నర్సంపేట: కళాశాలలు, పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట డిపో మేనేజర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సిద్దు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటు పడుతున్నట్లు చెబుతున్నా తప్ప ఆచరణలో అమలు కావడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి బస్సుల్లో ఎక్కువగా విద్యార్థులు వస్తుంటారని, అలాంటి వారికి బస్‌పాస్ కల్పించాలని కోరారు. నాయకులు ప్రశాంత్, శ్రీకాంత్, ప్రణయ్, నవీన్, దుర్గా పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులకు సన్మానం

దుగ్గొండి: మండలంలోని పలు విభాగాల ప్రభుత్వ అధికారులను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీఓ అరుంధతి, ఎస్సై రణదీర్‌రెడ్డిలను మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదింటికి చేర్చడంలో అధికారులదే కీలక పాత్ర అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు నల్ల వెంకటయ్య, కామ శోభన్‌బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవివర్మ, బొల్లెపల్లి రాము పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

నర్సంపేట: శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని చెన్నారావుపేట నంబర్ వన్ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ శివారులో ఉన్న శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం ఆర్డీఓ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద బర్ల దేవరాజు మాట్లాడుతూ 1971లో అప్పటి కలెక్టర్ మాధవరావు భూమి ఇచ్చారని తెలిపారు. 50సంవత్సరాలుగా కాలనీలో మృతివారిని అదే స్థలంలో సమాధి చేస్తున్నామన్నారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు సమాధులను చెడగొట్టి భూమిని ఆక్రమించుకుని పంటలు వేస్తున్నారని తెలిపారు. భూ సర్వే చేయించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కందిక సునీల్‌కుమార్, కందిక పృథ్వీరాజ్, నర్మెట సాంబయ్య, ప్రభాకర్, యాదగిరి, నర్సింగరావు, అనిల్‌కుమార్, రమేష్, అశోక్‌కుమార్, అజయ్, రాజేష్, కనకయ్య, సురేష్, నవీన్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

రాయపర్తి: మండలంలోని జగన్నాధపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నంగునూరి సోమయ్య జ్ఞాపకార్థం తన కుమారుడు కాంగ్రెస్ నాయకుడు నంగునూరి అశోక్ బుధవారం పలు రకాల వస్తువులను బహూకరించారు. ఈ సందర్భంగా మైకొసెట్, బకెట్స్, వాలీబాల్, లాక్స్, పలు రకాల మెటీరియల్స్‌ను పాఠశాలకు అందించారు. మూతబడిన పాఠశాలను గ్రామస్తులంతా కలిసి తిరిగి ప్రారంభించిన నేపథ్యంలో తన గ్రామంపై మక్కువతో పాఠశాలకు అందించినట్లు అశోక్ తెలిపారు. గ్రామం, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మనాభం, ఉపాధ్యాయులు సాయి, అనంతుల కృష్ణారెడ్డి, మద్దెల వెంకటేష్, గూడెల్లి శ్రీలతశ్రీనివాస్, పులీందర్‌రెడ్డి, ప్రసాద్, నరేందర్‌రెడ్డి, భిక్షపతి, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని నర్సంపేట ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. నర్సంపేట మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే పాఠ్యాంశాలు బోధన ఉంటుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులపై ఉందన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రజాక్, పంచాయతీ సెక్రటరీ రజియా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదుల వీరస్వామి, ఉపాధ్యాయులు వసుమతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నియామకం

నర్సంపేట: నర్సంపేట పట్టణానికి చెందిన రాంపెల్లి లింగమూర్తి పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్ బుధవారం లింగమూర్తికి నియామక పత్రం అందజేశారు.

వామ్మో.. క్రషర్

పేలుళ్లతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- బీటలు వారుతున్న ఇళ్లు
- క్రషర్‌ను మూసివేయాలని వేడుకోలు

పర్వతగిరి: మండలంలోని గుగులోతు తండా, మూడు తండా, శివాగాని తండాల ప్రజలు గుగులోతు తండాలో ఏర్పాటు చేసిన క్రషర్.. క్రషర్‌లోని బాంబుల మోతలతో భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో క్రషర్ పేళుళ్లతో భారీ శబ్దాలతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని జంకుతున్నారు. మండలంలోని మూడు తండాలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా పది వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మించారు. అయితే క్రషర్ పేలుళ్లతో సమీపంలోని గుట్టపై నుంచి రాయి దొర్లుకుంటూ వచ్చి ట్యాంక్ పిల్లర్‌కు తగలడంతో పిల్లర్ దెబ్బతిని ట్యాంక్ ప్రమాదకరంగా మారింది. దీంతోపాటు వ్యవసాయ బావుల సిమెంట్ ఓడలు బావిలో విరిగి కూలిపోతున్నాయి. ఎన్నిసార్లు చెప్పినా క్రషర్ ఓనర్ కల్యాణ్ పట్టించుకోకపోగా నాకు అన్ని పర్మిషన్లు ఉన్నాయి. మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అంటున్నాడని స్థానికులు చెబుతున్నారు. బ్లాస్టింగ్‌తో రాళ్లు పంట చేలల్లో పంటలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు.



క్రషర్ మిల్లు కొనసాగుతున్న గుట్ట , మూడు తండాలో బ్లాస్టింగ్‌కు విరిగిన వాటర్ ట్యాంకు పిల్లర్

బావి ఓడలు కూలాయి



నాకు మూడు ఎకరాల భూమి ఉంది. పంటల సాగుకు కోసం ఓడల బావి నిర్మించాను. క్రషర్ బ్లాస్టింగ్ వల్ల బావి ఓడలు విరిగి కూలిపోయాయి. క్రషర్ యజమాని మమ్మల్ని బెదిరిస్తున్నాడు. ప్రభుత్వం, అధికారులు ఆదుకొని క్రషర్ మూయించాలి.

- భూక్య జాములనాయక్, రైతు

వ్యవసాయ భూమిలో రాళ్లు పడుతున్నాయి



క్రషర్ బాంబ్ బాస్టింగ్‌లతో వ్యవసాయ భూముల్లో రాళ్లు పడుతున్నాయి. రాళ్లను తీయడానికి ఇబ్బందులు పడుతున్నాం. వ్యవసాయ భూముల వద్దకు వెళ్లిన సమయంలో ఎప్పుడు రాళ్లు మీదపడతాయేమోనని భయంగా ఉంటుంది. క్రషర్‌ను మూసి వేయాలి.

- భూక్య వాలు, రైతు

నోటీసులు ఇచ్చాం



క్రషర్ యజమానికి నోటీసులు ఇచ్చాం. క్రషర్ క్వారీకి వచ్చి వెళ్లే లారీల వల్ల రోడ్డు పాడై గుంతలు ఏర్పడుతుంది. కానీ, యజమాని కల్యాణ్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడు. ఈ విషయమై ఉన్నధికారులకు తెలియజేస్తాం.

- అరుణ, పంచాయతీ కార్యదర్శి గుగులోతు తండా

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

- బెజ్జంకి ప్రభాకర్



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రభాకర్, ఉపాధ్యాయులు

నర్సంపేట: మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి సమాజంలోని ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా నేరం అన్నారు. అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి వారి ప్రవర్తనలో ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే మహిళలు పోలీస్ 100, ఆడపిల్లలు అయితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించి రక్షణ పొందాలని సూచించారు. బెదిరించడం, బలవంతం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మోసం చేయడం, అపహరించడం, అక్రమ రవాణాకు ప్రేరేపించడం చట్టప్రకారం నేరం అన్నారు. అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు చట్ట ప్రకారం జీవిత కాలం జైలు శిక్షకు అర్హులని తెలిపారు. అనంతరం అక్రమ రవాణా నష్టాలు, జాగ్రత్తలకు సంబంధించిన కరత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతిభ సంస్థ నిర్వాహకుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, పాఠశాల డైరెక్టర్ జావిద్, అకాడమిక్ అడ్వైజర్ నజియా, ప్రిన్సిపాల్ ప్రకాశ్, ఉపాధ్యాయులు రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

ఖానాపురం: విద్యార్థుల ఉన్నతిలో విద్యార్థుల పాత్ర కీలకమైందని గిరిజన గురుకుల కళాశాలల జాయింట్ సెక్రటరీ వెంకన్న అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్ గిరిజన సైనిక్ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఉప్పలయ్యకు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గట్ల సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సంగీత్ సాగర్ పాల్గొన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న రవి

నెక్కొండ: పౌర హక్కులకు భంగం కలిగిస్తే పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి హెచ్చరించారు. మండలంలోని చిన్నకొర్పోలు శివారు చెరువుకొమ్ము తండాలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు (అట్రాసిటీ) నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి పౌరుడికి జీవించే హక్కు ఉందని, వారి హక్కులను పరిరక్షించాలని ఆయన సూచించారు. ప్రతీ ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఏఓ నాగరాజు, ఐకేపీ సీసీ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి సురేశ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యమ్మ, టీచర్ అరుణ, వీఓఏ ప్రసన్న, ఆశ కార్యకర్త కవిత, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

- ఎంపీడీఓ కాసర్ల రవీందర్



సంగెంలో పొగాకు ఉత్పత్తుల నమూనాలతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, అధికారులు



నాచినపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సంగెం: పొగాకు ఉత్పత్తులకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఎంపీడీఓ కాసర్ల రవీందర్ అన్నారు. బుధవారం సంగెం మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పొగాకు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను వివరించేలా డ్రాయింగ్ మాస్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సూక్ష్మనాటకాన్ని ప్రదర్శించారు. పొగాకు ఉత్పత్తుల నమూనాలతో అవగహన కల్పించారు. గ్రామస్తులతో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులతోపాటుగా గంజాయి, గుట్కా, అంబర్ వంటి వాటిని విక్రయించినా.. వినియోగించినా.. చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్సై రాజు, ఎంఈఓ రాము, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు బుధవారం పొగాకు వ్యతిరేక ర్యాలీలు నిర్వహించారు. పొగతాగడం మానేయండి.. ఆరోగ్యాలు కాపాడుకోండి.. దూమపానం వద్దు.. జీవితమే ముద్దు.. అంటూ ప్లకార్డులు పట్టుకుని నాచినపల్లి, దుగ్గొండి, మల్లంపల్లి పాఠశాలల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఎలగొండ రామస్వామి, జూలూరి జ్యోతిలక్ష్మి, భద్రమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల ఆరోగ్య దీపిక కార్డుల పంపిణీ



కార్డులు పంపిణీ చేస్తున్న ఏడీఏ దామోదర్‌రెడ్డి

దుగ్గొండి: రైతులు ప్రభుత్వం అందించే పంటల ఆరోగ్య దీపిక కార్డులను వినియోగించుకోవాలని నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, వెంకటాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల పీఏసీఎస్ ఎరువుల గోడౌన్‌లను ఆయన బుధవారం తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చిన యూరియాపై ఆరా తీశారు. అనంతరం రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులను పంపిణీ చేసి, మాట్లాడారు. అవసరానికి మించి భూమిలో యూరియా వేయడం వల్ల భూమి భౌతిక స్థితి దెబ్బతింటుందని రైతులకు వివరించారు. ఆరోగ్య దీపక కార్డుల్లో సిఫారసు చేసిన మేరకు యూరియా వినియోగించాలన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే ఆయా దుకాణాల లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ మాధవి, ఏఈఓలు విజయ్‌నాయక్, వైజయంతి రైతులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

ఖానాపురం: రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పంటల సాగు చేసుకోవాలని ఏఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బుధరావుపేటలో రైతు కర్నాకర్ పొలంలో నానో యూరియాను డ్రోన్ ద్వారా పిచికారీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నానో డీఏపీ, యూరియా డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుందన్నారు. రాజ్‌కుమార్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైన్స్ పెంపుతో గ్రామాల్లో పెరగనున్న అరాచకాలు

- వంగల రాగసుధ

నర్సంపేట: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతి ఊరికో వైన్స్, పట్టణానికో పబ్ అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుందని ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ ఒక వైపు మద్యం, గంజాయి ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే వారి భవిష్యత్‌ను మరింత అంధకారం చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తామని ఎన్నికల ముందు బూటకపు హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి నేడు వాటిని పెంచుతూ అనుమతులు ఇవ్వనుండడం సిగ్గు చేటన్నారు. వైన్స్‌తో మహిళలపైన దాడులు, హింస పెరిగే ప్రమాదం ఉందన్నారు. మద్యం దుకాణాలు కాకుండా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

- పగడాల కాళీప్రసాదరావు



అభివాదం చేస్తున్న పార్టీ నాయకులు

సంగెం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు పిలుపునిచ్చారు. మండలంలోని మొండ్రాయిలో ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతవాసులకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. బీజేపీతోనే బీసీలకు సముచితస్థానం లభిస్తుందని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఎంతమంది బీసీలకు మంత్రి పదవులిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరంగి సంతోష్‌కుమార్, గురు ప్రసాద్, జయంత్‌లాల్, కుమారస్వామి, యాదగిరి రావు, సురేష్, చేరాలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నర్సంపేట: చెన్నారావుపేట మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నాయిని శ్రీనివాస్.. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, దామెరుప్పుల శ్రీను, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల్ల మహేందర్, అక్కల్‌చెడ గ్రామ బూత్ అధ్యక్షుడు కాటి హరీష్, పడిదం హరికృష్ణ, బాదావత్ సంతోష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

- టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి



నెక్కొండలో భూమిపూజ చేస్తున్న రంజిత్‌రెడ్డి


నెక్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పనులు చురుగ్గా జరుగుతున్నాయని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు మరిన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కి అశోక్, కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, నాయకులు సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరిప్రసాద్, శివకుమార్, ప్రశాంత్, మహిపాల్‌రెడ్డి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

వర్ధన్నపేట : ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తెలిపారు. మండలంలోని చెన్నారంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు జనగం చిన్న మల్లయ్య గౌడ్ ఇంటి దర్వాజ నిర్మాణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. చెన్నారం గ్రామంలో మొదటి విడతలో 24 ఇళ్లు మంజూరుకాగా 23 ఇళ్లు నిర్మాణాలు పూర్తికావస్తున్నాయని తెలిపారు. గ్రామంలో రెండో విడతలో కూడా మరిన్ని ఇళ్లు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే నాగరాజు కృషి చేస్తున్నారని వివరించారు. వెంకన్నగౌడ్, అమరావతిగౌడ్, జనగాం మల్లయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్



పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

గీసుకొండ: మొగిలిచర్ల శివారులోని పోగుల ఆగయ్యనగర్‌లో నోటీసులు ఇవ్వకుండా పేదల గుడిసెలను కులగొట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గుడిసెలు కూల్చివేసిన ప్రాంతాన్ని బుధవారం ఆయన సందర్శించి, మాట్లాడారు. గుడిసెల పక్కన అధికార పార్టీ నాయకులకు చెందిన విలువైన భూములు ఉండడంతోనే అధికారులు మద్దతు ప్రకటిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్.. గుడిసెలు కూల్చిన ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్, చుంచు రాజేందర్, కలకోటి మహేందర్, చాపర్తి కుమార్ గాడ్గే, పోత సునీత, మాదాసి సుదర్శన్, సొసైటీ చైర్మన్ దొంగల రమేష్ పాల్గొన్నారు.

ఇదేనా ప్రజాపాలన?

గీసుకొండ: ఇందిరమ్మ రాజ్యంలో దళిత గుడిసెలు కూల్చివేయడమేనా ప్రజా పాలన అని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే ప్రశ్నించారు. బుధవారం మొగిలిచర్ల శివారులో గుడిసెలు కూల్చిన వారిపై ఎస్సీ, ఎస్టీ క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

పర్వతగిరి: మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని చాంప్లతండాలో బావుల వద్దకు కరెంట్ సమస్య ఉండడంతో గ్రామానికి చెందిన గుగులోతు కిషన్‌నాయక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా తండా రైతులు బుధవారం ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపి , గుగులోతు కిషన్‌నాయక్‌ను శాలువాతో సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

గీసుకొండ: రాజ్యాంగ ఫలాలు అందరికి సమానంగా అందాలని డిప్యూటీ తహసీల్దార్ రవీందర్‌రావు అన్నారు. బుధవారం 16వ డివిజన్‌లోని ధర్మారంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. శ్రీధర్, హరిత, రఘుప్రసాద్, కవిత, చిన్న స్వామి పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

నర్సంపేట: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఆగస్టు 13వ తేదీన జరిగే చేయూత గర్జన సభను విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల ఉద్యమ సంఘం రాష్ట్ర నాయకుడు జనగాం లక్ష్మణ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ లబ్ధిదారులు, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, అన్ని రకాల పింఛన్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు.

గాంధీ విగ్రహం ధ్వంసం

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇది మందుబాబుల పనేనని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. మద్యం మత్తులో విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

రాయపర్తి: మండలంలోని శివరామపురం, గట్టికల్, ఆరెగూడెం, కొండూరు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో పలువురు మృతి చెందగా ఆయా బాధిత కుటుంబాలను మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి బుధవారం పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అందించిన ఆర్థిక సాయం , బియ్యం, ఆయిల్‌క్యాన్‌లను బాధిత కుటుంబాలకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో పూస మధు, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఐత రాంచందర్, కొమ్ము రాజు, చందు సతీష్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర రవి తల్లి సరోజన 10 రోజుల క్రితం మృతి చెందింది. ఈమేరకు రవి చిన్ననాటి స్నేహితులు (2007-08 టెన్త్ విద్యార్థులు) రవిని బుధవారం పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. రూ.30 వేలు అందించారు. కార్యక్రమంలో కాసు మహేందర్, కొలువుల నాగరాజు, చంద మణికంఠ, మునుకుంట్ల నాగరాజు, తడుక ప్రశాంత్, ఎండీ రబ్బాని, కొమ్మెర నరేష్, మనుగొండ లక్ష్మణ్, కీసరి శ్రీకాంత్, నల్ల శ్రీకాంత్, గాదం దివ్య, పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

రాయపర్తి: మండలంలోని ఊకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు. బుదారపు పద్మ శ్రీనివాస్ దంపతుల కుమారులు వంశీకృష్ణ, వరుణ్‌ల జన్మదినం సందర్భంగా బీరువా బహూకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు వేలూరు శారద, తుమ్మూరు శ్రీదేవిరెడ్డి, కూన పద్మావతి, వేముల మంజుల, సాదుల అరుణ, ఉమాదేవి, సులోచన, అనురాధ, సంధ్య, వరలక్ష్మి, ఉపాధ్యాయులు సంకూరి రాజు, సంధ్య, యాకయ్య, రామ్మూర్తి, విజయకుమారి పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

నర్సంపేట: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కల్వచర్ల అమర్‌నాథ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ డిజిటల్ రూపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని రాజకీయ పరిస్థితులపై విద్యార్థుల అవగాహన కల్పించేందుకు ఎలక్షన్స్ నిర్వహించామని తెలిపారు. అనంతరం స్కూల్ కేబినెట్ ఎన్నికలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. పాఠశాల చైర్మన్ విద్యా శ్రీధర్, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, తిరుమల్‌రెడ్డి, చిరంజీవి, చంద్రకాంత్, శేఖర్, నిరోష పాల్గొన్నారు.

బాలాజీ పాఠశాలలో..

నర్సంపేట పట్టణంలోని అక్షర ద స్కూల్ బిట్స్ స్కూల్లో బుధవారం మాక్ పోలింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 42మంది విద్యార్థులు నామినేషన్ వేశారు. బాలాజీ విద్యా సంస్థల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, ఏఓ సురేష్, ప్రిన్సిపాల్ రామరాజు పాల్గొన్నారు.